ఇదీ ఫుడ్‌లీడర్ల పని..


అరటిపండ్లు తీసుకెళ్తున్న బాలికలు

వైరా: వైరాలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ఐదో తరగతి నుండి ఇంటర్ వరకు సుమారు 600 మంది విద్యార్థినులు ఉంటారు. వీరికి ప్రతీ రోజు ఉదయం, సాయంత్రం పండ్లు పంపిణీ చేస్తారు. అయితే, డైనింగ్ హాల్ నుండి తరగతి గదుల్లోకి విద్యార్థులందరికీ ఎంపిక చేసిన ఫుడ్ లీడర్లు వీటిని తీసుకెళ్లి ఇవ్వాల్సి ఉంటుంది. మంగళవారం కూడా అరటిపండ్లు తీసుకెళ్తున్న బాలికలు కనిపించారు. కాగా, రోజు అంత మందికి పండ్లు తీసుకెళ్లి ఇవ్వడం ఇబ్బందిగా ఉందని వారు వాపోయారు.

క్లుప్తంగా

కిష్టారం పీఏసీఎస్ వైస్ చైర్మన్‌గా ఈశ్వరి


ఈశ్వరిని సన్మానిస్తున్న దయానంద్

సత్తుపల్లి: సత్తుపల్లి మండలం కిష్టారం పీఏసీఎస్ వైస్ చైర్మన్ ఎన్నికల్లో యాతాలకుంట గ్రామానికి చెందిన తాటి ఈశ్వరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సత్తుపల్లి కాంగ్రెస్ కార్యాలయంలో ఈశ్వరీ దంపతులను కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ నరుకుళ్ల అప్పారావు, లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ తాటి మోహన్ రావు, మాజీ వైస్ సర్పంచ్ రాంప్రసాద్, యాతాలకుంట, నాయకులు పాల్గొన్నారు.

మిల్క్ సెంటర్ కోసం స్థల పరిశీలన

ముదిగొండ: మండలపరిధిలోని వనంవారి కిష్టాపురంలో ఇందిరా డెయిరీ బల్క్‌మిల్క్ కూలింగ్ యూనిట్ ఏర్పాటుకు అవసరమైన స్థలాన్ని తహసీల్దార్ తిరుమల కరుణాకర్‌రెడ్డి మంగళవారం పరిశీలించారు. గ్రామంలో ఇందిరా డెయిరీ బల్క్‌మిల్క్ కూలింగ్ యూనిట్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో యూనిట్ నిర్మాణం చేపట్టడానికి అవసరమైన స్థలాన్ని ఆయన గ్రామస్తులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ దమ్మాలపాటి సరస్వతి, ఆర్ఐ వహీదా, సర్వేయర్ ఉమామహేష్, గ్రామస్తులు దేవేంద్రం, తదితరులు పాల్గొన్నారు.

గురుకులం ప్రిన్సిపాల్‌గా సమత



వైరా: వైరా సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్‌గా డాక్టర్ దేవులపల్లి సమత మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. జనగామ జిల్లా జఫర్‌గఢ్ ప్రిన్సిపాల్‌గా పనిచేసిన సమత సాధారణ బదిలీల్లో భాగంగా ఇక్కడకు వచ్చారు.

అధికారుల బదిలీలు

బోనకల్: మండల పరిషత్ కార్యాలయంలో పనిచేస్తున్న పలువురు అధికారులు మంగళవారం బదిలీ అయ్యారు. సీనియర్ అసిస్టెంట్ యు.యాదగిరి కల్లూరు బదిలీ కాగా ఆయన స్థానంలో ముదిగొండ నుంచి శైలజాకుమారి బోనకల్ వచ్చారు. అదేవిధంగా జూనియర్ అసిస్టెంట్ పి.ఉమాదేవి ఖమ్మం రూరల్ మండలం బదిలీ కాగా తన స్థానంలో కొణిజర్ల నుంచి శ్రీనివాసరెడ్డి వచ్చారు. సూపరింటెండెంట్ పి. నరేంద్ర కామేపల్లి వెళ్లగా ఆయన స్థానంలో రవికుమార్ వచ్చారు. టైపిస్టు టి. సతీష్‌కుమార్ కూసుమంచి వెళ్లగా ఏవి. సత్యనారాయణ స్వామి బోనకల్‌కు బదిలీ అయ్యారు.

నివాళి..

కారేపల్లి: మండల పరిధిలోని పోలంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు జర్పుల వీరన్న తల్లి పీక్లీ(60) అనారోగ్యంతో మృతి చెందగా వైరా మాజీ ఎమ్మెల్యే లావుడ్యా రాములు నాయక్ మంగళవారం ఆమె మృతదేహాన్ని సందర్శించి, నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో నాయకులు అజ్మీర వీరన్న, మాజీ సర్పంచ్ మాలోతు కిషోర్, జర్పుల రవికుమార్, కాంగ్రెస్ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, సంతగుడి చైర్మన్ అడ్డగోడ ఐలయ్య, మాజీ సర్పంచ్ ధరావత్ భద్రునాయక్, మాజీ ఎంపీటీసీ గడ్డం వెంకటేశ్వర్లు, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు టోనీ వీరప్రతాప్, సొసైటీ డైరెక్టర్ హీరాలాల్, భీముడు, వినోద్, బోడ రవి పాల్గొన్నారు.

చర్చి మహోత్సవం

సత్తుపల్లిటౌన్: సత్తుపల్లిలోని జ్యోతి నిలయంలో మౌంట్‌కార్మెల్ చర్చి మహోత్సవం సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

చినుకుపడితే చిత్తడే..

మున్సిపాలిటీలో అధ్వానంగా అంతర్గత రోడ్లు
- కనిపించని పారిశుద్ధ్య పనులు
- ఖాళీ స్థలాల్లో కంపచెట్లు
- పందుల స్వైర విహారం
- సీజనల్ వ్యాధులపై ఊకదంపుడు ఉపన్యాసాలతోనే సరి


మడుపల్లిలో అధ్వానంగా ఉన్న రోడ్డు


హనుమాన్ కాలనీలో..


బైపాస్‌రోడ్డులో పేరుకపోయిన చెత్త

మధిర: మధిర మున్సిపాలిటీ పరిధిలోని అంతర్గత రహదారులు చినుకుపడితే చిత్తడిగా మారుతున్నాయి. వర్షం కురిసిన తర్వాత కొద్దిరోజుల పాటు అంతర్గత రోడ్లపై నడక నాట్యంలా ఉంటుంది. రోడ్లన్నీ బురదమయంగా ఉండటంతో పాదచారులు, ద్విచక్ర వాహనదారులు కిందపడుతున్నారు. ముఖ్యంగా మున్సిపాలిటీ పరిధిలోని హనుమాన్ కాలనీ, టీచర్స్ కాలనీ, ఆర్సీఎం చర్చి ప్రాంతంలో, దిడుగుపాడు, సాయి నగర్, మడుపల్లి, అంబారుపేటలో రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. అంతే కాకుండా నూతనంగా ఏర్పడిన కాలనీల్లో కనీసం రోడ్ల నిర్మాణం జరగలేదు. ఇంటి నిర్మాణ అనుమతుల సమయంలో అన్ని రకాల పన్నులు వసూలు చేస్తున్నారు. కానీ ఆ ప్రాంతంలో అవసరమైన సౌకర్యాలు కల్పించడం లేదు. కొంతమంది ఇంటి యజమానులు వారి ఇళ్ల వద్ద డ్రైనేజీలు పూడ్చి ఇంటిముందు రోడ్డు ఎత్తుగా ఉండేలా మట్టి పోయడంతో వర్షపు నీరు రోడ్లపైనే నిల్వ ఉంటుంది. డ్రైన్లు పూడిపోయి కల్వర్టులు నిర్మాణం లేక రోడ్లపై గుంతలు ఏర్పడి అధ్వానంగా ఉన్నాయి. జనావాసాల మధ్య ఖాళీ స్థలాల్లో నీరు నిల్వ ఉంటుంది. కంపచెట్లు పెరిగి ఉన్నాయి. ఆయా మడుగుల్లో కంపచెట్ల కింద పందులు దొర్లుతున్నాయి. దుర్వాసన వెదజల్లడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. వర్షాకాలం వచ్చినప్పటికీ కనీసం దోమల మందు, బ్లీచింగ్ చల్లిన దాఖలాలు లేవు. ఫాగింగ్ చేయడం ఎప్పుడో మర్చిపోయారు. కౌన్సిల్ సమావేశాలు నిర్వహించి సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఊకదంపుడు ఉపన్యాసాలు తప్ప ఆచరణలో కనిపించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. మంగళవారం, శుక్రవారం డ్రైడే పేరుతో ఫొటోలకు ఫోజులు ఇవ్వడం తప్ప క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య పనులు మెరుగుపడటం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా ఇళ్లలో చెత్త సేకరణ కోసం వాహనాలు వారానికి ఒకరోజు కూడా రావడం లేదు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఇంటి నుంచి వెళ్లే బైపాస్ రోడ్డు పక్కనే చెత్త వేయడంతో డంపింగ్ యార్డులను తలపిస్తున్నాయి.

రోడ్లు బాగలేవు..



వాన వచ్చిందంటే రోడ్లన్నీ బురదమయంగా ఉంటాయి. రోడ్లు అస్సలు బాగోలేవు. సైడ్ కాలువలు కూడా లేవు. నీళ్లన్నీ రోడ్లమీదనే నిలిచి ఉంటాయి. వృద్ధులు, పిల్లలు ఎక్కడ కింద పడతారోనని భయంగా ఉంది.

– మొగిలి బేబి, హనుమాన్ కాలనీ

పిల్లలు నీటిలో పడుతున్నారు..



జాయింట్ రోడ్ల వద్ద కల్వర్టులు లేకపోవడంతో లోతైన కందకాలు ఉన్నాయి. ఆ కందకాల్లో వర్షపు నీరు నిల్వ ఉంటుంది. ఆడుకునే పిల్లలు ఈ నీటిలో పడిపోతున్నారు. సకాలంలో చూడకపోతే ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది.

– కూనసత్తి చందు, ఆటోడ్రైవర్, మధిర

అన్నీ సమస్యలే..



పేరుకే మున్సిపాలిటీ. కానీ రోడ్లు సరిగా లేవు. లైట్లు వెలగడం లేదు. మంచినీళ్లు సక్రమంగా రావు. కందకాలు లేవు. వర్షం కురిసినప్పుడు నడిచే వీలు కూడా లేదు. మా కాలనీ నిర్మించాక తట్టడు మట్టి పోసిన వారు లేరు.

– కూతాటి చిట్టెమ్మ, హనుమాన్ కాలనీ

రుణమాఫీ జీఓను సవరించాలి


జీఓ ప్రతులు దహనం చేస్తున్న నాయకులు

వైరా: రాష్ట్ర ప్రభుత్వం రైతుల రుణమాఫీకి సంబంధించి విడుదల చేసిన జీఓ 567ను తక్షణమే సవరించి రేషన్‌కార్డు ప్రామాణికతను తొలగించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం సంఘం నాయకులు వైరాలో ధర్నా నిర్వహించి జీఓ ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రుణాలు రీ షెడ్యూలు చేసుకున్న వారికి రుణమాఫీ చేయకపోవడం విడ్డూరమన్నారు. ప్రతీ ఏటా వడ్డీ చెల్లించి రుణం రీ షెడ్యూలు చేసుకోవడమే వారు చేసిన తప్పా అని ప్రశ్నించారు. ఆధార్‌కార్డు, రేషన్ కార్డు లేని రైతులు లక్షల్లో ఉన్నారన్నారు. పదేళ్లుగా బ్యాంకులు రుణాలు ఇవ్వకపోవడంపై అప్పులు పెరిగిపోయాయన్నారు. ప్రభుత్వం ఈ విషయం పై పునరాలోచన చేసి జీఓ ను సవరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మల్లెంపాటి రామారావు, చింతనిప్పు చలపతిరావు, మచ్చా మణి, తోట నాగేశ్వరరావు, సంక్రాంతి నరసయ్య, వెంకట్, శ్రీనివాసరావు, నరసింహారావు, మధు, రామకృష్ణ, రాంబాబు, కృష్ణవేణి పాల్గొన్నారు.

బాలికల చదువు.. దేశ భవితకు వెలుగు

బోనకల్: బాలికల చదువు దేశ భవితకు వెలుగు అని ఎఫర్ట్ సంస్థ ఆర్గనైజింగ్ సెక్రటరీ అరుణ అన్నారు. మండలంలోని ముష్టికుంట్ల రైతువేదికలో 'పూరీ పడాయి దేశ్‌కి బలాయి' అనే కార్యక్రమంలో భాగంగా మంగళవారం సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బోనకల్ జూనియర్ కాలేజీలో ఎంపీసీ గ్రూప్‌లో కాలేజీ టాపర్ నిలిచిన డి.నవ్యను సన్మానించారు. సెంటర్ ఆర్గనైజర్ శ్రావణి, గ్రామ దీపిక పర్జాన, తదితరులు ఉన్నారు.

సన్మానం

చింతకాని: చింతకాని పంచాయతీ కార్యాలయంలో బదిలీపై వెళ్తున్న గ్రామ పంచాయతీ కార్యదర్శి షేక్ సైదులును పంచాయతీ సిబ్బంది మంగళవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి మల్లెల రవీంద్ర ప్రసాద్, ఏఎస్ఎం రత్నకుమారి, ఐకేపీ సీసీ అనురాధ, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, ఐకేపీ వీఓఏలు, ఈజీఎస్, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

నాలుగు నెలలుగా జీతాలు లేక ఇబ్బంది

కల్లూరు: మిషన్ భగీరథ కార్మికులకు నాలుగు నెలలుగా జీతాలు లేక ఇబ్బంది పడుతున్నారని వారిని ఆదుకోవాలని బీఆర్‌టీయూ డివిజనల్ ప్రధాన కార్యదర్శి గొర్రెపాటి వేణు కోరారు. మండలకేంద్రంలో మంగళవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని ఎల్‌అండ్‌టీ సంస్థ యాజమాన్యంతో చర్చించి వేతనాలు అందేలా కృషి చేయాలని కోరారు. తమ సమస్యలను ప్రభుత్వం జోక్యం చేసుకుని పరిష్కరించాలన్నారు.

ఘనంగా విద్యాదినోత్సవం

కారేపల్లి: కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ మీటకోటి సింహాచలం అధ్యక్షతన ఇంటర్మీడియట్ విద్య-తెలంగాణ విద్యా దినోత్సవం కార్యక్రమాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పార్థసారధి, శ్రీవనిత, దుర్గాప్రసాద్, పాషా, యాకయ్య, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం


భోజనం వడ్డిస్తున్న దాతలు

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని అయ్యగారిపేట శ్రీ భక్తాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణానికి చెందిన మల్లంపల్లి కృష్ణయ్య జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు భక్తులకు అన్నదానం నిర్వహించారు. డాక్టర్ కూసంపూడి కిషోర్, చల్లగుండ్ల కృష్ణయ్య, బొంతు మాధవరావు, నాగళ్ల ప్రసాద్, పురుషోత్తం, కొప్పుల రజిని, నాగళ్ల రాజ్యం పాల్గొన్నారు.

న్యూ లిటిల్ ఫ్లవర్స్‌లో బోనాలు


బోనాలతో చిన్నారులు

వైరా: స్థానిక శాంతినగర్‌లోని న్యూలిటిల్ ఫ్లవర్స్ పాఠశాలలో మంగళవారం బోనాల వేడుక నిర్వహించారు. చిన్నారులు అమ్మవారి వేషధారణతో, పోతురాజుల అలంకారంతో బోనాలు ఎత్తుకుని వేడుక నిర్వహించారు. కరస్పాండెంట్ డాక్టర్ పోతినేని భూమేశ్వరరావు, డైరెక్టర్ సుమన్, ప్రిన్సిపాల్ షాజీ మాథ్యు, ఏట నరసింహారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వినతి

మధిర: మధిర మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ బీజేపీ ఆధ్వర్యంలో మంగళవారం మున్సిపల్ మేనేజర్ రవీందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శి చిలివేరు సాంబశివరావు మాట్లాడుతూ.. పారిశుద్ధ్యం అధ్వానంగా ఉండి దోమలకు, పందులకు నిలయంగా మారినప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. బీజేపీ పట్టణ, మండలాధ్యక్షులు పాపట్ల రమేష్, గుండా చంద్రశేఖర్ రెడ్డి, సోమేశ్వరరావు, మర్సకట్ల స్వర్ణాకర్, కాశీరావు, గడ్డం శ్రీహరి, నాగేంద్రబాబు, రాము, రవీందర్, గరిడేపల్లి వేణు, మహమ్మద్ గౌస్, జైపాల్ పాల్గొన్నారు.

హామీలు నెరవేర్చాలి

ఏన్కూరు: కాంగ్రెస్ రజకులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొడ్డుపల్లి కృష్ణ డిమాండ్ చేశారు. స్థానిక ఠాగూర్ కల్యాణ మండపంలో మంగళవారం రజకసంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రజకులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడంలో గత ప్రభుత్వం విఫలం చెందిందన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంకెన కృష్ణ, రామకృష్ణ, నేరేళ్ల రమేష్, పగిళ్ల జోజి, అల్లాడి కృష్ణ పాల్గొన్నారు.

గ్రామాల్లో ఉచిత వైద్యశిబిరాలు

మధిరరూరల్: మండలంలోని ఇల్లూరు గ్రామంలో మంగళవారం దెందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, రైట్ పాత్ హ్యూమానిటీ సెంటర్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యాధికారి పృథ్వీ నాయక్ వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ట్రస్ట్ బాధ్యులు ఎస్‌కె. మహబూబ్, సిరాజుద్దీన్, జిలాని, గౌస్ మొహిద్దీన్, ఖరీముల్లా, మధిర మజీద్ ముతావలి ఎస్‌కె.అమానుద్దీన్, వైద్య సిబ్బంది సుబ్బలక్ష్మి, కొండయ్య, ఐశ్వర్య, విజయ కుమారి, సైదులు, కాసింబి తదితరులు పాల్గొన్నారు.

తల్లాడ: మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పలు గ్రామాల్లో ఆరోగ్య వైద్య శిబిరాలు నిర్వహించారు. ఈ శిబిరాల్లో డాక్టర్ శ్రీకాంత్, గోపి, మహేష్‌కుమార్, విజయ్, నీష్మ, పెద్ద పుల్లయ్య, భద్రమ్మ పాల్గొన్నారు.


మధిరరూరల్: వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

కారేపల్లి: మండల పరిధిలోని విశ్వనాథపల్లి పల్లెదవాఖానాలో పీహెచ్‌సీ వైద్యాధికారి సురేష్ ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. సీహెచ్‌ఓ భద్రయ్య, ఎంఎల్‌హెచ్‌పీ మహేశ్వరీ, ఏఎన్ఎంలు అంజలీ, కృష్ణవేణి, ఆశ కార్యకర్తలు నాగలక్ష్మి, సంధ్యారాణి, పద్మ, నాగమ్మ, లక్ష్మి పాల్గొన్నారు.


తల్లాడ: బాలపేటలో..


కారేపల్లి: విశ్వనాథపల్లిలో..

కులమతాలకు అతీతంగా మెలగాలి


ఏన్కూరు: మొహర్రం వేడుకల్లో ఎమ్మెల్యే


కొణిజర్ల: చిన్నమునగాలలో..

- ఎమ్మెల్యే రాందాస్ నాయక్

ఏన్కూరు: హిందు, ముస్లిం కలసి మెలసి కులమతాలకు అతీతంగా ఉండాలని వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ కోరారు. మండల పరిధిలోని గార్లఒడ్డులో మొహర్రం వేడుకల్లో మంగళవారం ఆయన పాల్గొని ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు పాడి పంటలతో సుఖసంతోషాలతో ఉండలన్నారు. మాజీ సర్పంచ్ మజీద్ పఠాన్, సయ్యద్ సుభాని, సయ్యద్ హుస్సెన్, షేక్ గౌస్, సర్దార్ పాల్గొన్నారు.

కొణిజర్ల: కొణిజర్ల మండలంలోని అమ్మపాలెం, తనికెళ్ల, చిన్నమునగాల గ్రామాల్లో మొహర్రం వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఉత్సవాలు ముగిసిన సందర్భంగా బుధవారం మొహర్రం పర్వదినం జరుపుకోనున్నారు.

రాయలకు స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు


వెంకటాపురంలో తన తల్లి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాగేశ్వరరావు

ముదిగొండ: రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్‌గా ప్రమాణస్వీకారం అనంతరం తొలిసారి మంగళవారం జిల్లాకు వచ్చిన రాయల నాగేశ్వరరావు తన స్వగ్రామమైన ముదిగొండ మండలం వెంకటాపురానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు కాంగ్రెస్ శ్రేణులు ఘనస్వాగతం పలికి సత్కరించారు. అనంతరం ఆయన వెంకటాపురంలో తన తల్లి రాయల కమలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే, దాసాంజనేయదేవాలయంలో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతులకు అందుబాటులో ఉండేలా గిడ్డంగులను ఏర్పాటుకు ప్రయత్నం చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొమ్మినేని రమేష్‌బాబు, నాయకులు మందరపు నాగేశ్వరరావు, పసుపులేటి దేవేంద్రం, కందుల బాలచందర్, రంగారావు, ఇలవల పుల్లారెడ్డి, మట్టా బాబురాంరెడ్డి, రామకృష్ణ, వెంకటేశ్వర్లు ఉన్నారు.

ఏన్కూరు నాయకులు...

ఏన్కూరు: తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావును మండల కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. ఖమ్మంలో జరిగిన అభినందన సభలో ఆయనను సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. నాయకులు స్వర్ణ నరేందర్, వాసిరెడ్డి నాగేశ్వరావు, మేడ ధర్మారావు, ఉప్పెర్ల ఆనందప్రసాదు, నల్లమల శివకుమార్,మాదినేని లెనిన్, కట్టా సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సీత్లా వేడుకలు

మధిర: మండల పరిధిలోని వంగవీడు గ్రామంలో మంగళవారం బంజారాల ఆధ్వర్యంలో సీత్లా పండుగ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీత్లా భవానీని ప్రతిష్ఠించి బోనాలతో ఊరేగింపుగా వచ్చి నైవేద్యం సమర్పించారు. కోళ్లు, మేకలను బలి ఇచ్చి వాటిపై నుంచి పశువులను దాటుడు కార్యక్రమం నిర్వహించారు. భూక్య హచ్యా నాయక్, భద్రు నాయక్, వస్త్రం నాయక్, జాంబు నాయక్, గోరియా నాయక్, సక్రు నాయక్, పకీర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మండలానికి చేరిన బేతుపల్లి జలాలు

వేంసూరు: బేతుపల్లి ప్రత్యామ్నాయ కాల్వ ద్వారా బేతుపల్లి చెరువు మిగులు జలాలు మంగళవారం వేంసూరు పచ్చగన్నేరు కుంటలోకి చేరాయి. ఈ సందర్భంగా జలాలకు కాంగ్రెస్ నాయకులు పసుపు కుంకుమ చల్లుతూ పూలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు పుచ్చకాయల సోమిరెడ్డి, మండలాధ్యక్షుడు కాసరి చంద్రశేఖర్‌రెడ్డి, ఎండీ.ఫైజుద్దీన్, వెల్ది జగన్‌మోహన్‌రావు, మల్లెల్లి నరసింహారావు, నాయకులు పాల్గొన్నారు.

శ్మశానవాటికకు స్థలం కేటాయించాలి

కల్లూరురూరల్: కల్లూరు మండలంలోని కప్పలబంధం దళిత కాలనీ వాసులకు శ్మశాన వాటిక కోసం స్థలం కేటాయించాలని కోరుతూ మంగళవారం కల్లూరు తహసీల్దార్ పులి సాంబశివుడుకు వినతిపత్రం అందించారు. గ్రామంలో ప్రభుత్వం నిర్మించిన వైకుంఠధామం ఉన్నప్పటికీ దళిత కాలనీ వాసులకు అందుబాటులో లేదన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ సోషల్ వెల్ఫేర్ ఆర్‌సీఓ ఎం.పుల్లయ్య, బీరవెల్లి మాధవ్ ఉన్నారు.

గురుకుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి


ఆందోళనలో పాల్గొన్న నాయకులు, విద్యార్థినులు

వైరారూరల్: మండలంలోని రెబ్బవరం గ్రామంలో ఉన్న మహాత్మా జ్యోతిబా పూలే బీసీ వేల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాలలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని మంగళవారం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ మాట్లాడుతూ.. రెండు ఎంపీజేటీ గురుకులాలు నిర్వహిస్తుండడంతో విద్యార్థినుల పరిస్థితి అగ్గిపెట్టెలో పుల్లల మాదిరిగా ఉందన్నారు. ప్రహరీ, సరైన మరుగుదొడ్లు లేక తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నట్లు వివరించారు. ఇప్పటికైనా పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి వెంకటేష్, నాయకులు అనూష, కావ్య, అలేఖ్య, స్పందన, శైలజ తదితరులున్నారు.

జూట్ బ్యాగుల పంపిణీ

వైరా: గ్రేట్ విజన్ లయన్స్‌క్లబ్ వైరా ఆధ్వర్యంలో రూ.30 వేలు విలువైన జూట్ బ్యాగులను పంపిణీ కార్యక్రమాన్ని పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీ కృష్ణ మంగళవారం వారం ప్రారంభించారు. గ్రేట్ విజన్ అధ్యక్షుడు తోటకూర శ్రీకాంత్ ఆధ్వర్యంలో లగడపాటి చెంచయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారుడు లయన్ ప్రభాకర్‌రావు, కౌన్సిలర్ లక్ష్మీ రాజ్యం ఆర్థిక సాయంతో 6 వ వార్డులో ఇంటికో బ్యాగు చొప్పున అందజేశారు. జీఎంటీ కో ఆర్డినేటర్ డాక్టర్ ఉండ్రు శ్యాంబాబు, ఉండ్రు వరలక్ష్మి, లగడపాటి కృపావతి, కాపా గోపాలరావు, పుల్లారావు, రామకృష్ణ, శ్రీధర్, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులను అంగన్‌వాడీల్లో చేర్పించాలి

చిన్నారులను అంగన్‌వాడీ కేంద్రాల్లో చేర్పించాలని ఐసీడీఎస్, అంగన్‌వాడీ సిబ్బంది కోరారు. ఈ మేరకు మంగళవారం అమ్మమాట అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీలు, శిక్షణా తరగతులతో అంగన్‌వాడీలపై అవగాహన కల్పించారు.

– సాక్షి నెట్‌వర్క్


మధిర: ర్యాలీ నిర్వహిస్తున్న సిబ్బంది


వైరాలో..


సత్తుపల్లిరూరల్: రుద్రాక్షపల్లిలో..


బోనకల్: రామాపురంలో..


కల్లూరురూరల్: ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ


ఎర్రుపాలెం: పెగళ్లపాడులో..